www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (TELANGANA)

## SUMMATIVE ASSESSMENT – I

## TENTH CLASS SOCIAL STUDIES MODEL PAPER

## PAPER – II (TELUGU VERSION)

| సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|

సూచన: మీకు ఇచ్చిన 2 గంటల 45 నిమిషాల సమయంలో 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి, 2.30 గంటలు జవాబులు రాయడానికి కేటాయించారు.

| సమయం: 2 గం.15 ని. | పార్టు – A | గరిష్ఠ మార్కులు: 35 |
|---|---|---|

### సెక్షన్ – I

సూచనలు:

i) కింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

iii) ప్రతి ప్రశ్నకు 1 – 2 వాక్యాల్లో సమాధానం రాయండి. $7 \times 1 = 7$

1. 'రాచరిక భరణం' అనేది ఎవరికి ఇచ్చేవారు?
2. 20వ శతాబ్దంలో చైనాలో ఆవిర్భవించిన రెండు ప్రధాన రాజకీయ పార్టీలేవి?
3. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఏవైనా రెండు పథకాల పేర్లు రాయండి.
4. గాంధీజీలో మీకు నచ్చిన గుణాలు ఏవి?
5. ప్రపంచ శాంతిని కోరుకుంటూ రెండు నినాదాలను రాయండి.

★ కింది పట్టికను పరిశీలించి 6, 7 ప్రశ్నలకు జవాబులు రాయండి.

**కాలపట్టిక**

| | |
|---|---|
| వైమర్ గణతంత్ర రాజ్యంగా ప్రకటన | నవంబరు 9, 1918 |
| హిట్లర్ జర్మనీకి ఛాన్సెలర్ కావడం | జనవరి 30, 1933 |
| పోలెండ్‌పై జర్మనీ దండెత్తడం, రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభం | సెప్టెంబరు 1, 1939 |
| యు.ఎస్.ఎస్.ఆర్. పై జర్మనీ దండెత్తడం | జూన్ 22, 1941 |
| యూదులపై సామూహిక హత్యకాండ | జూన్ 23, 1941 |
| అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండో ప్రపంచ యుద్ధంలో చేరడం | డిసెంబరు 8, 1941 |
| సోవియట్ సేనలు ఔష్‌విడ్జ్‌కు విముక్తి కల్పించడం | జనవరి 27, 1945 |
| యూరప్‌లో కూటమిగా సాధించిన విజయం | మే 8, 1945 |

6. రెండో ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం ఏమిటి?

7. యు.ఎస్.ఎస్.ఆర్. ను విస్తరించండి.

## సెక్షన్ – II

సూచనలు:

i) కింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

iii) ప్రతి ప్రశ్నకు 4 – 5 వాక్యాల్లో జవాబులు రాయండి. 6 × 2 = 12

8. వియత్నాంలో రైలు మార్గాలు, కాలువలను ఫ్రెంచివారు ఎందుకు అభివృద్ధి చేశారు?

9. రష్యన్ విప్లవం సమాజంలో ఎలాంటి మార్పులు తీసుకువచ్చింది?

10. కింది గ్రాఫ్‌ను గమనించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ప్రశ్నలు:

i) ఏ సంవత్సరాల్లో తక్కువ మంది యుద్ధాల్లో మరణించారు?

ii) 1900–1999 లలో ఎక్కువ మంది యుద్ధాల్లో చనిపోయారు. ఎందువల్ల యుద్ధ మరణాలు ఆ సంవత్సరాల్లో ఎక్కువగా ఉన్నాయని మీరు అనుకుంటున్నారు?

11. కింది కాలపట్టికను చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.

**కాలపట్టిక**

| | |
|---|---|
| మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం, ఆగస్టు 1 | 1914 |
| రష్యా విప్లవం | 1917 |
| మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు | 1918 |
| వర్సయిల్స్ ఒప్పందం | 1919 |
| నానాజాతి సమితి ఏర్పాటు | 1919 |
| జర్మనీలో హిట్లర్ ప్రాభవం | 1933 |
| రెండో ప్రపంచ యుద్ధ ఆరంభం | 1939 |
| రష్యాపై జర్మన్ దండెత్తడం | 1942 |
| ఐక్యరాజ్యసమితి ఏర్పాటు | 1945 |
| రెండో ప్రపంచ యుద్ధం ముగింపు, ఆగస్టు | 1945 |

ప్రశ్నలు:

i) ఐక్యరాజ్యసమితిలోని 'శాశ్వత' సభ్యదేశాలేవి?

ii) వర్సయిల్స్ ఒప్పందంలో భారీగా నష్టపోయిన దేశం ఏది?

12. వియత్నాంలో జరిగిన జాతీయ ఉద్యమాల్లో పాఠశాల విద్య పాత్ర ఏమిటి?

13. కింది పటాన్ని పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయండి.



ప్రశ్నలు: i) జపాను నియంత్రణలో లేని ఏవైనా రెండు దేశాలను పేర్కొనండి.

ii) భారతదేశానికి ఉత్తరాన ఉన్న రెండు దేశాలను రాయండి.

## సెక్షన్ – III

సూచనలు:

**i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**ii) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.**

**iii) ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు (Internal Choice) ఉంటుంది.**

**iv) ప్రతి ప్రశ్నకు 8 – 10 వాక్యాల్లో సమాధానం రాయండి.** **$4 \times 4 = 16$**

**14.** లెనిన్, స్టాలిన్ రష్యాలో ఏయే మార్పులు తీసుకొచ్చారు?

**(లేదా)**

కొత్తగా ఏర్పడిన భారతదేశంలోకి వివిధ సంస్థానాలను విలీనం చేసే ప్రక్రియ ఒక సవాలుగా ఎలా పరిణమించిందో వివరించండి.

**15.** ముస్లిం మత పాకిస్థాన్ ఏర్పాటు కావడంతో చాలామంది ప్రజల ముందు ఊహించని బాధాకరమైన పరిస్థితి ఎదురైంది. కొత్తగా గీసిన సరిహద్దురేఖకు ఒకవైపున ఉన్న హిందువుల్లో అభద్రతాభావం ఏర్పడి వలస వెళ్లడం తప్పనిసరి అయ్యింది. ఈ కొత్త సరిహద్దు రేఖకు ఆవలి వైపున ఉన్న ముస్లింలలో కూడా ఇదే పరిస్థితి "ఇలాంటి పరిస్థితి ఎందుకు వచ్చిందో వివరించండి."

**(లేదా)**

నైజర్ డెల్టాలో 1950లో చమురును కనుక్కున్నారు. ప్రస్తుతం ఇది నైజీరియాకు ముఖ్యమైన సహజ వనరు. చమురు బావుల్లో అనేకం బహుళ జాతి సంస్థల ఆధీనంలో ఉన్నాయి. ఇవి చమురును వెలికితీసి తమ లాభాల్లో కొంత శాతాన్ని సైనిక పాలకులతో పంచుకున్నాయి. విదేశీ చమురు కంపెనీలు పర్యావరణాన్ని పట్టించుకోకుండా యథేచ్ఛగా చమురును వెలికితీయడం వల్ల ఎన్నో సమస్యలు ఏర్పడ్డాయి.

ప్ర: నైజీరియాలో చమురు వెలికి తీయడం వల్ల పర్యావరణానికి జరిగిన నష్టాన్ని అంచనా వేయండి.

**16.** మూడో ప్రపంచ యుద్ధం సంభవిస్తే జరిగే పరిణామాలు ఎలా ఉంటాయి?

**(లేదా)**

పొరుగు దేశాలతో శాంతి సంబంధాలు నెలకొల్పడానికి మనదేశం చేపట్టాల్సిన చర్యలను సూచించండి.

**17.** కిందివాటిని ప్రపంచపటంలో గుర్తించండి.

1) ఇటలీ

2) పసిఫిక్ మహాసముద్రం

3) భారతదేశం

4) నైజీరియా

**(లేదా)**

కిందివాటిని ప్రపంచపటంలో గుర్తించండి.

1) జపాన్

2) అట్లాంటిక్ మహాసముద్రం

3) వియత్నాం

4) ఇండోనేషియా

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మార్కులు: 5

సూచనలు:

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు $\frac{1}{2}$ మార్కు.

iii) ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన సమాధానాన్ని ఎన్నుకుని, దాన్ని సూచించే ఆంగ్ల అక్షరాన్ని (A, B, C, D) బ్రాకెట్లలో పెద్ద అక్షరంతో రాయండి.

iv) దిద్దిన, చెరిపివేసి రాసిన సమాధానాలకు మార్కులు ఇవ్వరు. $10 \times \frac{1}{2} = 5$

18. ఐక్యరాజ్యసమితి లక్ష్యం కానిది

A) శాంతిని నెలకొల్పడం B) మానవ హక్కులను కాపాడటం

C) రెండు కూటములను సమన్వయ పరచడం D) సామాజిక ప్రగతిని ప్రోత్సహించడం

19. ఎ) సన్-యెట్-సేన్- ఆధునిక చైనా నిర్మాత బి) కెన్‌సారోవివా-పర్యావరణవాది

పైవాటిలో ఏది సరైంది?

A) ఎ, బి రెండూ సరైనవే B) ఎ మాత్రమే సరైంది

C) బి మాత్రమే సరైంది D) ఎ, బి రెండూ సరైనవికావు

20. నైజీరియా కింది ఏ దేశానికి వలస రాజ్యంగా ఉండేది?

A) ఫ్రాన్స్ B) జర్మనీ C) పోర్చుగల్ D) బ్రిటన్

21. కిందివాటిలో తప్పుగా ఉన్నది

A) ఎం.ఎ. జిన్నా - ముస్లింలీగ్ B) గాంధీ - 1948 జనవరి 30

C) నెహ్రూ - సంస్థానాల విలీనం D) సుభాష్ చంద్రబోస్- భారత జాతీయ సైన్యం

22. హిట్లర్ ఏర్పాటు చేసిన రహస్య పోలీసు బృందం

A) గెస్ట్ ఆఫ్ పోలీస్ B) గెస్టాపో C) స్టార్ ట్రూపర్స్ D) స్మార్ట్ పోలీస్

23. అమెరికా కింది ఏ నగరాలపై అణుబాంబు వేసింది?

A) నాగసాకి, హిరోషిమా B) టోక్యో, నాగసాకి C) హిరోషిమా, టోక్యో D) ఏవీకావు

24. వలసల ఏర్పాటులో అగ్రగామీగా ఉన్న దేశం

A) ఇంగ్లండ్ B) ఫ్రాన్స్ C) పోర్చుగల్ D) హాలెండ్

25. నైజీరియా యువ ఉద్యమాన్ని స్థాపించినవారు-

A) హెర్బర్ట్ మకాలె B) హోచిమిన్ C) కెన్ సారోవివా D) నంది అజికివె

26. కిందివాటిని కాలక్రమంలో చూసి సరైనదాన్ని గుర్తించండి.

1) బొంబాయిలో నావికాదళాల తిరుగుబాటు 2) క్విట్ ఇండియా ఉద్యమం

3) ముస్లిం లీగ్ ఏర్పాటు 4) రెండో ప్రపంచయుద్ధం

A) 1, 2, 3, 4 B) 4, 3, 2, 1 C) 3, 4, 2, 1 D) 1, 3, 2, 4

27. దేశవిభజన సమయంలో కిందివారిలో ఎవరికి ఊహించని బాధాకరమైన పరిస్థితి ఎదురైంది?

A) హిందువులకు B) ముస్లింలకు

C) ఆంగ్లేయులకు D) హిందువులకు, ముస్లింలకు

www.eenadupratibha.net

# జవాబులు

## పార్టు – A

## సెక్షన్ – I

**1. 'రాచరిక భరణం' అనేది ఎవరికి ఇచ్చేవారు?**

జ: స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత ప్రభుత్వం సంస్థానాలను స్వాధీనం చేసుకుంది. సంస్థానాల రాచరిక కుటుంబాలకు (వ్యక్తిగత ఖర్చులకు) రాచరిక భరణం ఇచ్చేవారు.

**2. 20వ శతాబ్దంలో చైనాలో ఆవిర్భవించిన రెండు ప్రధాన రాజకీయ పార్టీలేవి?**

జ: 20వ శతాబ్ద కాలంలో చైనాలో ఆవిర్భవించిన రెండు ప్రధాన రాజకీయ పార్టీలు - గుయోమిండాంగ్ (జాతీయ ప్రజాపార్టీ), చైనా కమ్యూనిస్టు పార్టీ

**3. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఏవైనా రెండు పథకాల పేర్లు రాయండి.**

జ: ★ పింఛను పథకం ★ మిషన్ కాకతీయ

★ షాదీముబారక్ పథకం ★ హెల్త్ కార్డ్స్

★ గ్రామజ్యోతి ★ హరితహారం

**4. గాంధీజీలో మీకు నచ్చిన గుణాలు ఏవి?**

జ: ★ అహింసా మార్గంలో భారతదేశ ప్రజలకు స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టడం.

★ సత్యాన్నే పలకమని చెప్పడం.

**5. ప్రపంచ శాంతిని కోరుకుంటూ రెండు నినాదాలను రాయండి.**

జ: ★ ప్రపంచంలోని ప్రజలందరం కలిసి మెలిసి జీవిద్దాం. ప్రపంచాన్ని శాంతియుతంగా ఉండనిద్దాం.

★ "దేశాల మధ్య వైషమ్యాలు వద్దు అందరం కలిసి మెలిసి ఉండటమే ముద్దు."

**★ కింది పట్టికను పరిశీలించి 6, 7 ప్రశ్నలకు జవాబులు రాయండి.**

**కాలపట్టిక**

| | |
|---|---|
| వైమర్ గణతంత్ర రాజ్యంగా ప్రకటన | నవంబరు 9, 1918 |
| హిట్లర్ జర్మనీకి ఛాన్సెలర్ కావడం | జనవరి 30, 1933 |
| పోలెండ్‌పై జర్మనీ దండెత్తడం, రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభం | సెప్టెంబరు 1, 1939 |
| యు.ఎస్.ఎస్.ఆర్. పై జర్మనీ దండెత్తడం | జూన్ 22, 1941 |
| యూదులపై సామూహిక హత్యకాండ | జూన్ 23, 1941 |
| అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండో ప్రపంచ యుద్ధంలో చేరడం | డిసెంబరు 8, 1941 |
| సోవియట్ సేనలు ఔష్‌విడ్జ్‌కు విముక్తి కల్పించడం | జనవరి 27, 1945 |
| యూరప్‌లో కూటమిగా సాధించిన విజయం | మే 8, 1945 |

**6.** రెండో ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం ఏమిటి?

**జ:** పోలెండ్‌పై హిట్లర్ (జర్మనీ) దండెత్తడం రెండో ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం.

**7.** యు.ఎస్.ఎస్.ఆర్. ను విస్తరించండి.

**జ:** 'యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్స్'.

## సెక్షన్ – II

**8.** వియత్నాంలో రైలు మార్గాలు, కాలువలను ఫ్రెంచివారు ఎందుకు అభివృద్ధి చేశారు?

**జ:**
★ వాణిజ్య సరకుల రవాణా కోసం
★ సైనిక కేంద్రాలను తరలించడానికి
★ మొత్తం ప్రాంతాన్ని తమ అదుపులో పెట్టుకోవడానికి
★ వరి ఉత్పత్తిని అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయడానికి, వియత్నాంలో రైలు మార్గాలు, కాలువలను ఫ్రెంచివారు అభివృద్ధి చేశారు.

**9.** రష్యన్ విప్లవం సమాజంలో ఎలాంటి మార్పులు తీసుకువచ్చింది?

**జ:** రష్యన్ విప్లవం సమాజంలో ఎన్నో మార్పులను తెచ్చింది.

అవి: ★ జార్ చక్రవర్తుల పాలనకు దూరమై ఉదారవాదులు, రాచరిక కుటుంబాలవారు పరిపాలన చేపట్టారు.
★ భూమినంతటనీ జాతీయం చేసి దాన్ని రైతులందరికీ పంచి పెట్టారు.
★ కర్షకులు తాము ఉత్పత్తి చేసిన సరకులను తామే మార్కెట్‌లో అమ్ముకోవచ్చు.
★ పారిశ్రామికాభివృద్ధి అనూహ్యంగా పెరిగింది.

**10.** కింది గ్రాఫ్‌ను గమనించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ప్రశ్నలు: **i)** ఏ సంవత్సరాల్లో తక్కువ మంది యుద్ధాల్లో మరణించారు?

**ii) 1900 – 1999**లలో ఎక్కువ మంది యుద్ధాల్లో చనిపోయారు. ఎందువల్ల యుద్ధ మరణాలు ఆ సంవత్సరాల్లో ఎక్కువగా ఉన్నాయని మీరు అనుకుంటున్నారు?

**జ:** i) 1500 – 1599 లలో యుద్ధాల్లో తక్కువ మంది మరణించారు.

ii) మొదటి, రెండు ప్రపంచ యుద్ధాలు 1900 – 1999 లలో జరిగాయి కాబట్టి ఆ సంవత్సరాల్లో యుద్ధమరణాలు ఎక్కువగా ఉన్నాయి

**11.**

**కాలపట్టిక**

| | |
|---|---|
| మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం, ఆగస్టు 1 | ● 1914 |
| రష్యా విప్లవం | ● 1917 |
| మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు | ● 1918 |
| వర్సయిల్స్ ఒప్పందం | ● 1919 |
| నానాజాతి సమితి ఏర్పాటు | ● 1919 |
| జర్మనీలో హిట్లర్ ప్రాభవం | ● 1933 |
| రెండో ప్రపంచ యుద్ధ ఆరంభం | ● 1939 |
| రష్యాపై జర్మన్ దండెత్తడం | ● 1942 |
| ఐక్యరాజ్యసమితి ఏర్పాటు | ● 1945 |
| రెండో ప్రపంచ యుద్ధం ముగింపు, ఆగస్టు | ● 1945 |

**పై కాలపట్టికను చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.**

ప్రశ్నలు:

**i) ఐక్యరాజ్యసమితిలోని శాశ్వత సభ్యదేశాలేవి?**

**ii) వర్సయిల్స్ ఒప్పందంలో భారీగా నష్టపోయిన దేశం ఏది?**

జ: i) అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్య దేశాలు.

ii) వర్సయిల్స్ ఒప్పందంలో భారీగా నష్టపోయిన దేశం జర్మనీ.

**12. వియత్నాంలో జరిగిన జాతీయ ఉద్యమాల్లో పాఠశాల విద్య పాత్ర ఏమిటి?**

జ:
- ★ వియత్నాంలో పాఠ్యపుస్తకాలు ఫ్రెంచివారిని పొగుడుతూ, వలస పాలనను సమర్థించేవిగా ఉండేవి.
- ★ ఈ పాఠ్యాంశాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు గుడ్డిగా అనుసరించలేదు కొన్నిసార్లు వారు బహిరంగంగా, మరికొన్నిసార్లు మౌనంగా నిరసన వ్యక్తం చేసేవారు.
- ★ పాఠాలు చెప్పేటప్పుడు వియత్నాం ఉపాధ్యాయులు పాఠాల్లో ఉన్నదాన్ని మార్చి ఫ్రెంచి ప్రభుత్వాన్ని విమర్శించేవారు.
- ★ తమకు వ్యతిరేకంగా ఉన్న వలసపాలన విధానాలను విద్యార్థులు ప్రతిఘటించారు.
- ★ "దేశభక్తి భావంతో సమాజ ప్రయోజనం కోసం పోరాడటం విద్యావంతుల విధి" అనే నమ్మకంతో వారు ప్రేరణ పొందారు.

**13.** కింది పటాన్ని పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయండి.




ప్రశ్నలు: **i) జపాను నియంత్రణలో లేని ఏవైనా రెండు దేశాలను పేర్కొనండి.**

**ii) భారతదేశానికి ఉత్తరాన ఉన్న రెండు దేశాలను రాయండి.**

జ: i) ఇండియా, నేపాల్, టిబెట్, భూటాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లు జపాన్ నియంత్రణలో లేని దేశాలు.

ii) యు.ఎస్. ఎస్. ఆర్., మంగోలియా, చైనాలు భారతదేశానికి ఉత్తరాన ఉన్న దేశాలు

## సెక్షన్ – III

**14. లెనిన్, స్టాలిన్ రష్యాలో ఏయే మార్పులు తీసుకొచ్చారు?**

జ: లెనిన్, స్టాలిన్ రష్యాలో అనేక విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చారు.

**లెనిన్:** కమ్యూనిస్టు రష్యా స్థాపకులు, నిర్మాత అయిన లెనిన్ అసలు పేరు **'వ్లాదిమిర్ ఇల్లిచ్ ఉలియనోవ్'**. అతడి కలం పేరైన **'ఎన్.లెనిన్'**తో ఆయన్ని పిలిచేవారు. బోల్షివిక్కులకు లెనిన్ (1870 – 1924) నాయకత్వం వహించాడు.

**మార్పులు:**

★ లెనిన్ భూమినంతటినీ జాతీయం చేసి దాన్ని రైతులందరికీ పంచి పెట్టాడు.

★ ఇతడు ప్రవేశ పెట్టిన 'నూతన ఆర్థిక విధానం' ప్రకారం కర్షకులు తాము ఉత్పత్తి చేసిన సరకులను తామే మార్కెట్‌లో అమ్ముకోవచ్చు

★ ధరలను నియంత్రించాడు.

★ అన్ని కర్మాగారాలను, బ్యాంకులను జాతీయం చేశాడు.

★ దేశీయ, విదేశీయ అప్పులు రెండింటినీ రద్దు చేశాడు.

www.eenadupratibha.net

**స్టాలిన్:** 1924లో లెనిన్ చనిపోయిన తర్వాత స్టాలిన్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడయ్యాడు. ఇతడి నాయకత్వంలో రాజకీయ, ఆర్థిక రంగాల్లో ప్రధానమైన మార్పులు వచ్చాయి.

మార్పులు:

★ ఎవరూ శాసించడానికి వీలు లేని అధికారంతో సోవియట్ రష్యాని బలమైన ఆర్థికశక్తిగా మలిచాడు.

★ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించాడు.

★ పంచవర్ష ప్రణాళికల ద్వారా రష్యాలో పారిశ్రామిక వృద్ధిని అనూహ్యరీతిలో సాధించాడు.

★ పెద్ద కమతాల వ్యవసాయానికి మారాలన్న ఉద్దేశంతో ఉమ్మడి క్షేత్రాలు ఏర్పాటు చేశాడు.

★ నిరక్షరాస్యతను నిర్మూలించి కమ్యూనిస్టు విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాడు.

**(లేదా)**

ప్ర: **కొత్తగా ఏర్పడిన భారతదేశంలోకి వివిధ సంస్థానాలను విలీనం చేసే ప్రక్రియ ఒక సవాలుగా ఎలా పరిణమించిందో వివరించండి.**

జ: ★ స్వాతంత్ర్యానికి ముందు భారతదేశంలో బ్రిటిష్ అధికారం కింద సర్వసత్తాక పాలనతో సుమారుగా 550 సంస్థానాలుండేవి.

★ భారతదేశం నుంచి బ్రిటిష్ పాలకులు వెళ్లిపోతుండటంతో ఈ సంస్థానాలు కూడా స్వాతంత్ర్యం పొందాయి.

★ స్వతంత్రంగా ఉంటాయో, భారతదేశం లేదా పాకిస్థాన్‌లో విలీనమవుతాయో నిర్ణయం తీసుకోమని ఈ సంస్థానాలను కోరారు.

★ రాచరిక కుటుంబాల పాలన కొనసాగడం అక్కడి ప్రజలకు ఇష్టం లేదు.

★ హైదరాబాదు, ట్రావన్‌కోర్‌లలో పాలక జమీందార్లకు వ్యతిరేకంగా రైతాంగం సాయుధపోరాటం చేపట్టింది.

★ సంస్థానాల ప్రజల ఉద్యమాలకు కాంగ్రెస్ మద్దతు ఇస్తూ, అవి భారతదేశంలో విలీనమవ్వాలని కోరింది.

★ 1947, జులైలో ఈ బాధ్యతను సర్దార్ వల్లభాయ్ పటేల్‌కి అప్పగించారు.

★ పటేల్ సంస్థానాధీశులతో చర్చలు జరిపి, విలీనం కాకపోతే సైన్యాన్ని పంపాల్సి ఉంటుందని స్పష్టం చేశాడు.

★ 1947, ఆగస్టు 15 నాటికి కాశ్మీరు, హైదరాబాద్, జునాఘడ్ తప్ప మిగిలినవన్నీ భారతదేశంలో విలీనమయ్యాయి. తర్వాత రెండు సంవత్సరాల్లో ఈ మూడు సంస్థానాలు కూడా విలీనమయ్యేలా చేశారు. ఈవిధంగా విలీనం ఒక సవాలుగా పరిణమించింది.

15. **ముస్లిం మత పాకిస్థాన్ ఏర్పాటు కావడంతో చాలామంది ప్రజల ముందు ఊహించని బాధాకరమైన పరిస్థితి ఎదురైంది. కొత్తగా గీసిన సరిహద్దురేఖకు ఒకవైపున ఉన్న హిందువుల్లో అభద్రతాభావం ఏర్పడి వలస వెళ్లడం తప్పనిసరి అయ్యింది. ఈ కొత్త సరిహద్దు రేఖకు ఆవలి వైపున ఉన్న ముస్లింలలో కూడా ఇదే పరిస్థితి "ఇలాంటి పరిస్థితి" ఎందుకు వచ్చిందో వివరించండి.**

జ: ★ 1906లో ఏర్పడిన ముస్లింలీగ్‌కు 1930 వరకు ప్రజల మద్దతు పెద్దగా లేదు. ఆ తర్వాత ముస్లింల ఆలోచనల్లో మార్పు వచ్చింది.

★ ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో పాలనకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న భావన చాలామందిలో ఏర్పడింది.

★ "సారే జహాసే అచ్ఛా హిందుస్థాన్ హమారా" కవిత రాసిన ఉర్దూకవి 'మహ్మద్ ఇక్బాల్' 1930లో ముస్లింలీగ్‌కు అధ్యక్షోపన్యాసం చేస్తూ వాయవ్య ముస్లింరాష్ట్ర ఆవశ్యకత గురించి మాట్లాడారు.

★ కేంబ్రిడ్జ్‌లో చదువుతున్న పంజాబ్ ముస్లిం విద్యార్థి **"చౌదరీ రెహ్మత్ అలీ"** ముస్లిం వర్గానికి ప్రత్యేక జాతీయ ప్రతిపత్తి కల్పించాలనే అభిప్రాయంతో పాకిస్థాన్ అనే పదానికి రూపకల్పన చేశాడు.

★ 1940, మార్చి 23న ఉపఖండంలో ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న ప్రాంతాల్లో కొంత స్వయంప్రతిపత్తిని కోరుతూ ముస్లింలీగ్ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.

★ బ్రిటన్ అనుసరించిన 'విభజించి పాలించు' విధానం ముస్లింలీగ్ బలపడేలా చేసింది.

★ చివరకు 1947, ఆగస్టు 15న రెండు దేశాలు విడిపోయాయి.

**(లేదా)**

ప్ర: నైజర్ డెల్టాలో 1950లో చమురును కనుక్కున్నారు. ప్రస్తుతం ఇది నైజీరియాకు ముఖ్యమైన సహజ వనరు. చమురు బావుల్లో అనేకం బహుళ జాతి సంస్థల ఆధీనంలో ఉన్నాయి. ఇవి చమురును వెలికితీసి తమ లాభాల్లో కొంత శాతాన్ని సైనిక పాలకులతో పంచుకున్నాయి. విదేశీ చమురు కంపెనీలు పర్యావరణాన్ని పట్టించుకోకుండా యథేచ్ఛగా చమురును వెలికితీయడం వల్ల ఎన్నో సమస్యలు ఏర్పడ్డాయి.

**ప్ర: నైజీరియాలో చమురు వెలికి తీయడం వల్ల పర్యావరణానికి జరిగిన నష్టాన్ని అంచనా వేయండి.**

జ: ఏ దేశమైనా దానికి దొరికే సహజవనరులను సక్రమంగా వినియోగించు కోకపోతే ఆ దేశంలో పర్యావరణానికి విపరీతమైన నష్టం సంభవిస్తుంది. ఇదే పరిస్థితి నైజీరియాకు ఉత్పన్నమైంది.

**చమురు వెలికి తీయడం వల్ల ఆ దేశ పర్యావరణానికి కింది నష్టాలు వాటిల్లుతున్నాయి.**

★ నైజీరియా తీరప్రాంతాలో అనేక సమస్యలు ఏర్పడ్డాయి.

★ చమురు బావుల నుంచి సముద్రపు నీటిలో కలిసే చమురు వల్ల అక్కడి జీవావరణ వ్యవస్థ ప్రభావితమవుతుంది.

★ మడ అడవులు చమురుకు తట్టుకోలేవు. ఈ చమురు నేలలోకి ఇంకి, ప్రతి సంవత్సరం ముంపునకు గురైనప్పుడు తిరిగి నీటి పైకి రావడం వల్ల చాలా విస్తీర్ణంలో మడ అడవులు అంతరించి పోయాయి.

★ ఈ చమురుల వల్ల నేలలు, భూగర్భజలాలు కలుషితమై పంటలు నాశనమవుతున్నాయి.

★ తాగునీరు కూడా తరచూ కలుషితమవుతుంది.

★ నీటికాలుష్యం వల్ల ఆరోగ్యంపై వెంటనే ప్రభావితం కానప్పటికీ, దీర్ఘకాలంలో క్యాన్సర్ లాంటి సమస్యలు ఏర్పడవచ్చు.

★ సముద్ర జలాల్లో చమురు ఊటలు చాలా ఎక్కువగా ఉండి, తీర ప్రాంత పర్యావరణం ప్రభావితమైతే స్థానికంగా చేపల ఉత్పత్తి పడిపోతుంది.

**16. మూడో ప్రపంచ యుద్ధం సంభవిస్తే జరిగే పరిణామాలు ఎలా ఉంటాయి?**

జ: మూడోప్రపంచ యుద్ధం సంభవిస్తే జరిగే పరిణామాలు చాలా భయంకరంగా ఉంటాయి. జరిగే నష్టాలు మేధావుల అంచనాలకు కూడా అందకపోవచ్చు. మూడోప్రపంచ యుద్ధం సంభవిస్తే కింది నష్టాలు జరగవచ్చు

★ రెండు ప్రపంచ యుద్ధాల వల్ల మరణించిన వారి సంఖ్య కంటే ఎన్నో రెట్ల జనాభా మరణించవచ్చు. గాయపడవచ్చు.

★ విపరీతమైన ఆస్తినష్టం జరిగి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుంది.

★ కొన్ని దేశాలు నామరూపాలు లేకుండా తుడిచిపెట్టుకు పోవచ్చు

★ ప్రపంచంలోని దేశాలు రెండు లేదా అంతకంటే ఎక్కువ కూటములుగా విడిపోయి ఒక దేశం మరొక దేశంపై ద్వేషం పెంచుకునే స్థితికి చేరుకుంటాయి.

★ యుద్ధంలో ఓడిన, నెగ్గిన దేశాలు రెండూ కూడా విపరీతంగా నష్టపోతాయి.

www.eenadupratibha.net

★ ఎన్నో ప్రమాదకరమైన పరిణామాలు సంభవిస్తాయి.

★ సామర్థ్యం ఉన్న దేశాలు అణుబాంబులు, రసాయనిక ఆయుధాలను శత్రురాజ్యాలపై ప్రయోగిస్తాయి.

★ అణుబాంబులు ప్రయోగించడం వల్ల ల్యుకేమియా, క్యాన్సర్ లాంటి సమస్యలు దశాబ్దాల పాటు కొనసాగుతాయి.

★ భూభాగం చాలా వరకు నిస్సారమవుతుంది. పంటలు పండక ఆహార కొరత ఏర్పడుతుంది.

మూడో ప్రపంచయుద్ధం సంభవించకూడదని ప్రపంచమంతా శాంతియుతంగా ఉండాలని కోరుకుందాం. ఆశిద్దాం.

(లేదా)

ప్ర: **పొరుగు దేశాలతో శాంతి సంబంధాలు నెలకొల్పడానికి మనదేశం చేపట్టాల్సిన చర్యలను సూచించండి.**

జ: ఎంతటి అభివృద్ధి చెందిన దేశానికైనా ఇతర దేశాలతో ఒక్కోసారి అవసరం ఏర్పడుతుంది. సహజ వనరుల విషయంలో, ప్రకృతి విళయతాండవం చేసిన సమయంలో తప్పనిసరిగా పొరుగుదేశ సహాయం అవసరమవుతుంది.

***మన దేశం చేపట్టాల్సిన చర్యలు:***

★ పొరుగు దేశాల పట్ల 'నొప్పింపక తానొవ్వక' అనే రీతిలో వ్యవహరించాలి.

★ ప్రజల్లో తమ మాతృభూమి పట్ల ప్రేమ ఉండాలి. కానీ ఇతర దేశాలపై ద్వేషం పెరిగేలా ఉండకూడదు.

★ రెండు దేశాల మధ్య ఏర్పడిన ఒడంబడికల వల్ల ఇతర దేశాలకు భంగం కలగకూడదు.

★ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మనకున్న సామర్థ్యాన్ని బట్టి ఆ దేశాలకు సహాయపడాలి.

★ ఐక్యరాజ్య సమితి ఆశయాలకు అనుగుణంగా నడచుకోవాలి.

★ ప్రపంచంలో శాంతిని నెలకొల్పే విధానాలను ప్రోత్సహించాలి.

★ మన దేశ ప్రధాని మోదీ ఇతర దేశాలతో, అన్ని రంగాల్లోను మంచి సంబంధాలు కలిగి ఉండటానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అవన్నీ సఫలీకృతం కావాలని కోరుకుందాం.

www.eenadupratibha.net

**17.** కిందివాటిని ప్రపంచపటంలో గుర్తించండి.

1) ఇటలీ

2) పసిఫిక్ మహాసముద్రం

3) భారతదేశం

4) నైజీరియా

జ:




www.eenadupratibha.net

(లేదా)

కిందివాటిని ప్రపంచపటంలో గుర్తించండి.

1) జపాన్

2) అట్లాంటిక్ మహాసముద్రం

3) వియత్నాం

4) ఇండోనేషియా

జ:




## పార్టు – B

## జవాబులు

**18-C; 19-A; 20-D; 21-C; 22-B; 23-A; 24-A; 25-D; 26-C; 27-D.**

**రచయిత: బొమ్మిడి నారాయణ రావు**

www.eenadupratibha.net